కాలమ్‌దాటని కథ

# "ది కే(లే)చ్"

విచిత్రుడు రామంకి ఆ రోజు జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్. ఎలా వున్నాడో చూడ్డానికి ఆఫీసు పని ముగించుకుని బయల్దేరాడు సురేష్. ఎంక్వయిరీ కౌంటర్‌లో విచారిస్తే రెండవ అంతస్తులో 207నెంబర్ రూముకి వెళ్ళమన్నారు. సురేష్ నెమ్మదిగా మెట్లెక్కడం ప్రారంభించి మొదటి అంతస్తుకి చేరుకున్నాడు. అక్కడికి రాగానే హడావిడిగా తిరుగుతున్న నర్సులని. డాక్టర్లని. వార్డ్ బోయ్‌లని చూడగానే సురేష్‌కి గాబరా పుట్టుకొచ్చింది. విషయమేమిటని ఎవరిని అడుగుదామనుకున్నా ఎవ్వరూ వినిపించుకునే స్థితిలో వున్నట్టు కనపడలేదు. ఇదంతా చూడగానే మనస్సు పరిపరి విధాల పోయింది. కీడు శంకించడం ప్రారంభించింది. ఎదురుగా ఆపరేషన్ థియేటర్. అందులోకి నర్సులు. డాక్టర్లు పరుగు పరుగున లోపలికి వెళ్తున్నారు. గాబరాగా పైకి వస్తున్నారు. నుదుట పట్టిన చెమటని తుడుచుకుంటున్నారు. నిస్పృహతో చేతులు తిప్పుతున్నారు. వాళ్ళలో



వాళ్ళు సణుగుకుంటున్నారు తప్పితే అసలు విషయమేమిటో ఎవరికీ చెప్పటం లేదు. ఏవేవో యిన్‌స్ట్రుమెంట్లు ఆపరేషన్ థియేటర్లోకి తీసుకువెళ్తున్నారు. తిరిగి పైకి వస్తున్నారు. ఎవరి ముఖంలోకి చూసినా ఆతృత కనిపిస్తోంది. ఎవరెవరికో ఫోను చేస్తున్నారు.

ఎలాగైతేనేం సురేష్ గుండె దిట్టం చేసుకుని రెండవ అంతస్తులోకి వెళ్ళి రామం పక్కమీద ఉండడం చూసి ఊపిరి వదిలాడు. మొదటి అంతస్తులో హడావిడి ఏమిటని రామాన్ని అడిగాడు. "ఆపరేషన్ చేసే డాక్టరు టాయ్‌లెట్‌లోకి వెళ్ళి అందులో యిరుక్కున్నాడు. తలుపు లేచ్ బిగుసుకుపోయి పైకి ఊడిరాలేదు. డాక్టర్‌ని రక్షించడానికి ఆసుపత్రి స్టాఫ్ అంతా స్క్రూడ్రైవర్లు, రెంచ్‌లు, సుత్తులు, యితర సామాగ్రితో రెండు గంటలసేపై కుస్తీపడుతున్నారట. పోనీ తలుపు విరగ్గొడదామంటే పి.డబ్ల్యూడీ వారి పెరిమిషన్ లేకుండా ఆ పని చెయ్యడానికి వీల్లేదట" —సురేష్‌కి మూర్ఛ వచ్చినంత పనైంది.

—ఓ. ఆర్. కె. రావ్

వాడతను. జీవితాన్ని పంచుకుని వచ్చింది తను వెనకడుగు వేసే ప్రసక్తి లేదు!'

ఏదో ఒక సందర్భంలో అతను తనతో బాటే చదువుకున్నాడని చెప్పింది శ్యామల. "పాపం. మీ దగ్గర పని చేయడం అతనికి ఇబ్బందిగా వుండొచ్చు!"

"అట్లా అనుకొని చదువు కూడా వదిలి ఇంతదూరం వచ్చి సాధించుకున్న ఈ కాస్త ఆధారమూ పోగొట్టుకుంటాడా? జీవితాన్ని ఒక యధార్ధమని గ్రహించినవాళ్ళెవరైనా ఇటువంటివి ఈజీగా తీసుకుంటారు చచ్చు నవలల్లో. సినిమాల్లో లాగా సెంటిమెంట్లు పెంచుకునే ఉప్పులాయి కాదనుకుంటాను!"

నిజమే! ఎన్నో సమస్యలు. అపరిపక్వమైన తలంపులు మనసుని పట్టి వేధింప చూస్తాయి. వాటికి లొంగిపోవడం అంటే. చూసి నిప్పుల్లో కాళ్ళుపెటినట్లే

ఉమాపతి మొహం తప్పించి తిరిగడం-తమకీ. అతనికీ మధ్య ఉన్న అంతరాల తేడా వల్లనా. లేక-తనమీద ఏవయినా ఆశలు పెంచుకున్నాడా?

* * * *

మనసంతా చెదిరిపోయింది-ఉమాపతికి.

ఇట్లా జరుగుతుందని. కనీసం కలగని ఉండలేదు. జీవితం ఎంత చిత్రమైనది. తమ పరిచయం ఒకరిపట్ల ఒకరికి అనురాగంగా మార్పు చెందుతున్న తరుణంలో దూరాన్ని పెంచింది ఆ దూరం శాశ్వతంగా ఉండిపోయే భావం పెరుగుతున్నప్పుడు-దగ్గరికి తెచ్చింది. భౌతికమైన ఈ సాన్నిహిత్యం అంతకంతకూ మానసికమైన అగడ్తను సృష్టించేదే తప్ప-దరి చేర్చేది కాదు

ఇప్పుడామె-మరొకరి భార్య. పదేపదే తనిలా ఆలోచించడం భావ్యం కాదు. అదొక మానసిక బలహీనత కాని-ఎంత స్వాధీనంలో ఉంచాలనుకున్నా. మనసు ఏవో పిచ్చి వూహలు చేస్తూనే వుంటుంది.

పోనీ-తనే గారేజ్ ఖాళీ చేసిపోతే? కొంత ఉపశమనం కలుగవచ్చు. ఎవరో బ్రహ్మచారి తప్ప-ఎవరు ఆశ్రయమిస్తారని? మళ్ళీ త్యాగి దగ్గరకే పోతే? వాడు తనని చిన్నచూపు చూస్తాడు అటువంటి వాళ్ళెవరయినా ఉంటే చెప్పమని తనకి తెలిసినవాళ్ళకి చెప్పాడు బాషా-ఫి.. ఫి... ఫి... అంటూ నవ్వి "పుకట్‌కే ఎవడిస్తాడు భయ్యా" అన్నాడు

"అంటే?"

"కిరాయకు తీసుకోవాల్సిందే"

ఉమాపతికి సరిగా బోధపడలేదు ఈ కాలనీ బోర్డు వారివి. ప్రయివేటు ఇళ్ళులేవు. తన స్టాఫ్‌కి సీనియారిటీని బట్టి అర్హతను బట్టి కేటాయిస్తూ వుంటారు అద్దె లేదు. ఉచితమే! అటువంటప్పుడు కిరాయికి తీసుకోవడం ఏమిటి? ఉన్న వాళ్ళకే సరిగా లేవంటే అద్దెకు ఇచ్చే పద్ధతి కూడా వుందా? "సరిగా చెప్పు బాషాభాయ్!" అన్నాడు.

"క్వార్టరున్న కొంత మంది వెయ్యో. పదిహేనువందలో తీసుకుని ఓ ఏడాదిపాటు నిన్ను అందులో ఉండనిస్తారు. నెలనెల ఇచ్చే పద్ధతీ వుంది."

"మరి వాళ్ళు?"

"పక్కనే గుడిసె వేసుకుంటారు. కాలనీ బయట వూళ్ళో ఇల్లుంటే సరేసరి!"

"అది నేరం కాదా? ఇలా జరుగుతుందని మేనేజ్‌మెంట్‌కి తెలియదా?"

బాషా కిలుక్కున నవ్వాడు-అదంతే అన్నట్లు. ఈ జనం ఎంత సేపూ-చచ్చేనాడు కట్టుకుపోతామా అని వేదాంతం మాట్లాడతారు, బతికి వున్నన్నాళ్ళూ-వున్నదాన్ని సుఖంగా అనుభవించక. ఏదో రంధ్రాన్వేషణ చేసి అయినా నాలుగు రాళ్ల మూటకట్టుకోవాలన్న యావే! ఇటువంటి. ఇసుక తైలం పిండే కాలాంతకులుండబట్టే తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చునని పద్యం రాసి వుంటాడు. మహానుభావుడు.

అంత డబ్బిచ్చే శక్తి తనకి లేదు. ఈ తంపులన్నీ తెలిసే. భాస్కర్ తనని గారేజీలో వుండమని చెప్పాడు శ్యామల రానంతవరకూ. ఆ మాటకి ఇప్పుడూ తనకది సౌకర్యంగానే వుంది. తనకే అక్కడుండటానికి మనస్కరించడంలేదు.

"భయ్! కావాల్నంటే చెప్పు చూసిపెడతాను" అని బాషా అడిగితే. అప్పటికి ఎలాగో "అంత డబ్బులేదని" తప్పుకోగలిగినా. గేరేజిలో ఉండలేకా. క్వార్టరుకు మారే శక్తిలేకా కొట్టుమిట్టాడుతున్నట్లే ఉంది.

[సశేషం]

